క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్‌లో టెన్త్ ప్రశ్న పత్రాలు

సీతానగరం: త్వరలో జరగనున్న టెన్త్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్‌కు చేరాయి. విద్యా శాఖాధికారుల పర్యవేక్షణలో పత్రాలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచినట్లు ఎంఈఓ జి.సూరిదేముడు మంగళవారం తెలిపారు. ప్రశ్న పత్రాలను పకడ్బందీగా భద్రపరిచినట్టు పేర్కొన్నారు. స్క్వాడ్ సీఎస్ డీటీ బి.రమేష్‌బాబు, పోలీసు అధికారులు, సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటు అధికారులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



వెంకటాపురంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈఓపీఆర్‌డీ

సీతానగరం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనను ఈఓపీఆర్‌డీ కె.కుమారవర్మ మంగళవారం పరిశీలించారు. వెంకటాపురం, బూర్జ, లక్ష్మీపురం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యాలు వంటి వాటిని పరిశీలించారు. ఆయన వెంట బీఎల్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాల పరిశీలన



పరీక్ష కేంద్రం వద్ద మాట్లాడుతున్న పరిశీలిస్తున్న తహసీల్దార్

సీతానగరం: మండలంలో ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ జీవీ జనార్దన్ మంగళవారం పరిశీలించారు. మండలంలోని జోగింపేట ఎస్‌ఈఓ, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న పరీక్షల కేంద్రాలను తహసీల్దార్‌తో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారి రమేష్‌బాబు తనిఖీ చేశారు. కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించాలని సూచించారు. వారి వెంట చీఫ్ సూపరింటెండెంట్ డీజీఎస్‌పీ త్రినాథ్, పోల వెంకటినాయుడు ఉన్నారు.

అజ్జాడలో సీసీ రోడ్డు నిర్మాణం



అజ్జాడలో నాయుడు వీధి నుంచి వేస్తున్న సీసీ రోడ్డు

బలిజిపేట: అజ్జాడలో నాయుడువీధి నుంచి రూ.7లక్షలతో 120మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ జగన్ మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జోరుగా సాగుతున్నాయని, ఎమ్మెల్యే జోగారావు చొరవతో అధికారులు పనులను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్‌నాయుడు, ఈఓపీఆర్‌డీ రవికుమార్, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ అందజేత



పింఛన్ డబ్బులు అందిస్తున్న రంగునాయుడు

మక్కువ: మండల కేంద్రం మక్కువకు చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు కె.సావిత్రమ్మకు ప్రభుత్వం రూ.10 వేలు పింఛన్‌ను మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు మంగళవారం లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రతీ నెల రూ.10 వేలు పింఛన్ అందిస్తోందన్నారు. అలాగే మరో ఇద్దరు దివ్యాంగులకు కొత్తగా పింఛన్లు మంజూరు కావడంతో వారికి పింఛన్ డబ్బులు అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శివ, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం రేపు

సాలూరు: వివిధ కేసుల్లో సీజ్ చేసిన ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను గురువారం బహిరంగ వేలం వేయనున్నట్లు పట్టణ సీఐ వాసునాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించే ఈ వేలంలో ఔత్సాహికులు పాల్గొని వాహనాలు దక్కించుకోవాలని కోరారు. వేలంలో పాల్గొనేవారు వారి ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలను తీసుకుని రావాలని సూచించారు.



నాడు–నేడు పనులతో నిర్మించిన పాఠశాల

వంతరాంలో సంక్షేమ జోరు

- సచివాలయ పరిధిలో రూ.3.31 కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ పథకాలతో ప్రజలకు అందిన లబ్ధి రూ.18కోట్లు



కొత్త వంతరాంకు నిర్మించిన బీటీ రోడ్డు

బలిజిపేట: వంతరాం పంచాయతీలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో పరుగులు తీస్తోంది. వంతరాం సచివాలయ పరిధిలో రూ.3.31 కోట్లతో అభివృద్ధి పనులు జరగ్గా, సంక్షేమ పథకాల కింద లబ్ధిదారుల ఖాతాల్లో రూ.18.02 కోట్లు జమయ్యాయి. అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్నాయి. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధి పనుల్లో భాగంగా సీసీ రోడ్లు, వీధి కాలువలు, కల్వర్టులు, మంచినీటి ట్యాంకుల నిర్మాణాలు, జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి పథకం అమలు వంటివి అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నాయి.

అభివృద్ధి పనులు

సచివాలయం పరిధిలో రూ.3.31కోట్లతో అభివృద్ధి పనులు చేశారు. అందులో భాగంగా రూ.40లక్షలతో సచివాలయం భవనం, రైతుభరోసా కేంద్రం రూ.21.80లక్షలతో, వెల్‌నెస్ సెంటర్ 14.95కోట్లు, నాడు–నేడులో భాగంగా ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా పాఠశాల పనులకు రూ.1.36కోట్లు, వంతరాం నుంచి కొత్త వంతరాంకు రూ.95లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం జరిపారు. ఇవికాక అదనంగా 21లక్షలతో అభివృద్ధి పనులు చేశారు.



నాన్ డీబీటీ పథకం కింద లబ్ధి

ఇళ్ల స్థలాలు 117మందికి రూ.2,87,82,000, విద్యా కానుక కిట్లు 184మందికి రూ.13,06,768, ట్యాబ్‌లు 28మందికి రూ.3,70,216, జగనన్న తోడు(రుణాలు) 61మందికి రూ.11,35,759, జగనన్న గోరుముద్ద 180మందికి రూ.17,83,260, సంపూర్ణ పోషణ కింద 164మందికి రూ.30,71,720, ఇంటింటికీ రేషన్–(79.80లక్షల మిలియన్ టన్నులు) 437 మందికి రూ.95,45,828లు సమకూర్చారు.

అభివృద్ధి, సంక్షేమం భేష్



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమానికి పెద్దపీట వేశారు. దానితో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పనులు చేశారు. ప్రజలంతా హ్యాపీగా ఉన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి.

– బి.బాలసన్యాశినాయుడు, సర్పంచ్, వంతరాం, బలిజిపేట మండలం

ఏ ఇంట చూసినా సంక్షేమమే..



వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయి. నేరుగా లబ్ధిదారుకు సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం ఇది. ఇంతకన్నా ప్రజలకు ఏమి చేయాలి.

– బి.హేమలత, మండల ఉపాధ్యక్షురాలు, వంతరాం, బలిజిపేట మండలం

పథకాల రూపంలో ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) ఇలా...

పథకం	లబ్ధిదారులు	నగదు
అమ్మ ఒడి	223	రూ.1.05కోట్లు
జగనన్న విద్యాదీవెన	189	రూ.46.76లక్షలు
జగనన్న వసతి దీవెన	133	రూ.21.92లక్షలు
రైతు భరోసా	423	రూ.2.03కోట్లు
పంటల బీమా	215	రూ.4.88లక్షలు
సున్నా వడ్డీ (పంట రుణాలపై)	62	రూ.1.34లక్షలు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	227	రూ.8.28లక్షలు
వైఎస్సార్ పెన్షన్ కానుక	476	రూ.4.75కోట్లు
వైఎస్సార్ చేయూత	259	రూ.1.23కోట్లు
వైఎస్సార్ ఆసరా	443	రూ.1.10కోట్లు
డ్వాక్రా సున్నా వడ్డీ	638	రూ.9.33లక్షలు
వైఎస్సార్ కాపు నేస్తం	06	రూ.2.85లక్షలు
ఈబీసీ నేస్తం	04	రూ.1.20లక్షలు
ఆరోగ్యశ్రీ	152	రూ.45.05లక్షలు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	99	రూ.6.55లక్షలు
ఇళ్లు	109	రూ.1.47కోట్లు
వాహనమిత్ర	11	రూ.3.90లక్షలు
వైఎస్సార్ బీమా	07	రూ.10.30లక్షలు
నేతన్న నేస్తం	01	రూ.24వేలు
జగనన్న చేదోడు	42	రూ.7.40లక్షలు
ప్రత్యేక కోవిడ్ సహాయం	638	రూ.6.38లక్షలు
జగనన్న తోడు	31	రూ.11.59వేలు



రైతు భరోసా కేంద్రం



వెల్‌నెస్ సెంటర్

ప్రకృతి వ్యవసాయంతో మేలు



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరావు

బలిజిపేట: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించుకోవాలని ఐసీఆర్‌పీ తిరుపతిరావు అన్నారు. బలిజిపేట మండల సమాఖ్య కార్యాలయంలో సేంద్రీయ వ్యవసాయంపై మహిళలకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో రసాయన ఎరువులు వినియోగం లేకుండా ప్రకృతి వ్యవసాయాన్ని చేయడం వలన రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు కూడిన పంట, మంచి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు లభిస్తాయని తెలిపారు. దీనిని ఎంత ప్రోత్సహిస్తే రైతులకు అంత మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం ఉమామహేశ్వరరావు, ఐసీఆర్‌పీ లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జోగారావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు
- వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ శ్రేణులు

పార్వతీపురం టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమే మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘంలో టీడీపీ ఆవిర్భావం నుంచి కొనసాగుతూ వస్తున్న మాజీ కౌన్సిలర్ మజ్జి శంకరరావు జగన్ పాలనకు ఆకర్షితులై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్న నమ్మకంతో పార్వతీపురం నియోజకవర్గంలో రోజు రోజుకూ పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. జగనన్న నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆయనే రావాలని కోరుకుంటున్నారన్నారు. వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ ఆధ్వర్యంలో 2వ వార్డులో గల మజ్జి శంకరరావు నివాసం వద్ద పార్టీ కండువా వేసుకొని వైఎస్సార్‌సీపీలో చేరారన్నారు. అలాగే 26వ వార్డు నాయకులు వడ్డికంచర ఢిల్లీశ్వరరావు సొంత గూటికి చేరారన్నారు. ఆయనతో పాటు టీడీపీ కార్యకర్తలు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ మాజీ కౌన్సిలర్ మజ్జి శంకరరావు, నాయకులు బూర్లి ఆనంద్, సిరిపురపు గౌరీ శంకరరావు, కుమిలి రాములు, వడ్డికంచర ఢిల్లీశ్వరరావు, దుగరాజు పేట యువత ఉన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వార్డు కౌన్సిలర్ సభ్యులు రణభేరి చిన్నం నాయుడు, ఎడ్ల త్రినాథ, కోరాడ శ్రీనివాసరావు నాని, రణభేరి బంగారి నాయుడు, సువ్వాడ లావణ్య, బొత్స ఆనంద్, జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ వేంపల్లి గురురాజు, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

103 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

సాలూరు: నవజీవన్ ట్రస్ట్, తిరుపతి ఆర్థిక సాయంతో ఐఆర్‌డీఎస్ ఆధ్వర్యంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రి సౌజన్యంతో పట్టణంలోని నవజీవన్ ఆశ్రమంలో మంగళవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి తరలివచ్చారు. వైద్యులు సుమారు 103 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో 34 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. మిగిలిన వారికి మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, ఉద్యోగులు సురేష్, స్వాతి, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాగుదారులకు డీ పట్టాల పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం టౌన్: పార్వతీపురం మండలం వెంకటరాయుడుపేట పంచాయతీకి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాగు పట్టాలను ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎన్నో ఏళ్లుగా డీ పట్టా భూములను సాగు చేసుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్న రైతన్నలకు వాళ్ల పేరిట వ్యవసాయ భూమి మంజూరు పత్రాలను తయారు చేసి వారికి వ్యవసాయం కోసం ప్రభుత్వ భూమిని పూర్తిగా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత వెంకట నాయుడు, నాయకులు, పట్టాదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎరకయ్యకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ యోగీశ్వరి

సాలూరు: పింఛన్ లబ్ధిదారులు ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లి పింఛన్ అందిస్తూ వలంటీర్లు తమ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. మున్సిపాలిటీలో 14వ సచివాలయం పరిధిలో ఉంటున్న రండి ఎరకయ్య అనారోగ్యంతో విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పింఛన్ లబ్ధిదారులు కావడంతో వలంటీర్ యోగీశ్వరి మంగళవారం సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేసింది. ఎరకయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని అధికారులను తెలియజేసింది.

అక్కచెల్లెమ్మల కష్టం తీర్చే ప్రభుత్వం ఇది

- ఎమ్మెల్యే జోగారావు



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అక్కా, చెల్లెమ్మల కష్టం తీర్చే ప్రభుత్వంగా రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తి హక్కులను కల్పిస్తూ అక్కా, చెల్లెమ్మలకు కానుకగా ఇళ్ల దస్తావేజులను అందిస్తుందన్నారు. ఎన్నికల ముందు గ్రామాల్లోకి వచ్చి పగటి వేషగాళ్లు కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారని వాటిని నమ్మరాదన్నారు. గత ప్రభుత్వం ఏమి చేసింది, ఇప్పటి ప్రభుత్వం ఏమి చేసిందనేది గ్రహించి విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. మీకు, మీ కుటుంబానికి మేలు జరిగిందా లేదా అనేది గమనించాలని కోరారు. పేదవారి కష్టాలు తీరాలంటే జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి రావాలని తెలిపారు. సర్పంచ్ రాఘలత, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, ఇన్‌చార్జ్ తహసీల్దార్ జనార్దన్, ఎంపీడీఓ రమేష్‌నాయుడు, డీటీ రత్నకుమారి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు

సీతానగరం: మహిళల్లో ప్రధానంగా గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణకు సచివాలయ ఉద్యోగులు, వైద్యసిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు అన్నారు. పెద బోగిలి–1, 2 సచివాలయాల వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులతో రక్తహీనత నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈఓపీఆర్‌ఆర్డీ కె.కుమారవర్మ అధ్యక్షతన మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో రక్తహీన తక్కువగా ఉన్నట్లు గుర్తించడంతో ప్రభుత్వం స్పందించి రక్తహీనత నివారించడానికి అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సచివాలయ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం, మహిళలకు ప్రత్యేకించి ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. అందరికీ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి తగు వైద్య సేవలందించాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఆశాలు పాల్గొన్నారు.

చేసింది చెప్పి పార్టీని గెలిపించుకుందాం...

- ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడం, ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాల అందజేత తదితర వాటిని ప్రజలకు వివరించి మళ్లీ పార్టీని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని పణుకువలసలో మేము సిద్ధం – మా బూత్ సిద్ధం సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ బూత్ స్థాయిలో ప్రజాప్రతినిధులు, కన్వీనర్లు, కమిటీ సభ్యులు, గృహసారథులు కలిసి గ్రామాల్లో ప్రతీ ఇంటికి తిరిగి వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు.
అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించడంలో శతశాతం విజయం సాధిస్తే విజయం మనదేనన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ, ఎంపీటీసీ పి.లత, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పార్వతీపురం/టౌన్: పార్వతీపురం ఐసీడీఎస్ పరిధిలో ఖాళీగా వున్న రెండు అంగన్‌వాడీ సహాయకుల ఉద్యోగాల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ, సాధికారిత అధికారి ఎంఎన్.రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వివాహిత స్థానిక మహిళా అభ్యర్థినులు, సంబంధిత ఐసీడీఎస్ కార్యాలయంలో పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సమర్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ సహాయకులకు జూలై 1వ తేదీ నాటికి 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని చెప్పారు. 21 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు లేకుంటే 18సంవత్సరాలు నిండిన వారిని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి వినతి



డ్వామా పీడీ రామచంద్రరావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఉపాధి సిబ్బంది

పార్వతీపురం: ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో వివిధ హోదాలలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావుకు సిబ్బంది మంగళవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్‌సీ అమలు చేసిన ప్రతీసారీ ఉపాధి ఉద్యోగులకు కూడా తదనుగుణంగా జీతాలు పెంపుదల అమలు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ఉద్యోగులకు అమలు చేసిన 23 శాతం పీఆర్‌సీని తమకు అమలు చేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన 56 మంది ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. గత 17 ఏళ్లుగా నిరంతరాయంగా సేవలను అందిస్తున్న తమకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రాన్ని అందించిన వారిలో కె.శ్రీనివాసరావు, ఎం.గౌరీనాథ్ తదితరులున్నారు.

క్రాష్ ప్రోగ్రాం ప్రారంభం

పాచిపెంట: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ బడ్నాన ప్రమీల తెలిపారు. పాడైన తాగునీటి పథకాలు, బోర్ల మరమ్మతులకు చేపట్టిన క్రాష్ ప్రోగ్రాంను మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఆమె ప్రారంభించారు. గ్రామాల్లో తాగునీటి బోర్లు, రక్షిత పథకాలు పాడైనట్లయితే వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియజేస్తే.. క్రాస్‌ప్రోగ్రాం ద్వారా మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీకాంత్, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు పాచిపెంట వీరంనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సాలూరు: మండలంలో పురోహితునివలస ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యాసంవత్సరంలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అంజలీదేవి మంగళవారం తెలిపారు. 2023–24 విద్యాసంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి సీఎస్‌ఈ.ఏపీ.జీఓవీ.ఇన్ లేదా ఏపీఎంఎస్.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 21న స్థానిక ఆదర్శ పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

పోలమాంబ దర్శనానికి పోటెత్తిన భక్తులు



పోలమాంబ అమ్మవారు

మక్కువ: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి ఏడవ జాతర మంగళవారం ఘనంగా జరిగింది. అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలు గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు శంబరకు చేరుకొని చదురుగుడిలో కొలువైన పోలమాంబను దర్శించుకున్నారు. కోళ్లు, చీరలు చూపించి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించుకొని, గోముఖీనదిలో స్నానమాచరించారు. అనంతరం వనంగుడిలో పెదపోలమాంబను దర్శించుకొని, ఆలయం వెనుక ఉన్న వేపచెట్టుకు పూజలు చేశారు. అక్కడే వంటలు చేసుకొని భోజనాలు చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆలయ ఈఓ వి.వి.సూర్యనారాయణ, ఎస్‌ఐ నరసింహమూర్తి చర్యలు చేపట్టారు.